నిబద్ధత కలిగిన వారినే వీసీలుగా నియమించండి

ఉస్మానియా యూనివర్శిటీ, మార్చి 18: తెలంగాణ రాష్ట్రం లోని పలు యూనివర్సిటీల వీసీల పదవీకాలం వచ్చే మే నెలలో ముగియనుండటంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని యూనివర్సిటీ లకు కొత్త వీసీల ఎంపిక జరగ నుంది. ఇందులో భాగంగా సెర్చ్ కమిటీ వేసిన సందర్భంగా ఏబీ వీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పృథ్వితేజ మాట్లాడారు. పైరవీకా రులకు కాకుండా నీతి నిజాయి తీతో పనిచేసే పాలన దక్షత కలిగిన వారినే వీసీలుగా నియమించాలని డిమాండ్ చేశారు. గతంలో లంచా లకు అలవాటు పడి ఏసీబీకి దొరి కిపోయిన వీసీలను, రాజకీయ నాయకుల అడుగులకు మడు గులు ఒత్తే వీసీలకు చరమగీతం పాడాలని సూచించారు. యూని వర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడే వారిని నియమించాలని డిమాండ్ చేశాడు. అకడమిక్స్, అడ్మినిస్ట్రేషన్ పట్ల అవగాహన ఉన్న వ్యక్తులను వీసీలుగా నియ మించాలని తెలిపారు. కొన్నేం డ్లుగా నిధులు, నియామకాలు లేక యూనివర్శిటీ ఆగమైందని, ఇప్పటికైనా సమర్థులైన వారిని వీసీలుగా నియమిస్తే బాగుంటుం దని ఆయన పేర్కొన్నారు.

లష్కర్ జిల్లా ఏర్పాటుకు పోరాడుదాం

బీజేపి నేత మోహన్‌రావును కలిసి వినతి పత్రం ఇస్తున్న జిల్లా సాధన సమితి నాయకులు

సికింద్రాబాద్, మార్చి 18: లష్కర్ ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించా లని లష్కర్ జిల్లా సాధన సమితి నాయకులు బీజేపీ నేత మోహన్ రావును కలిసి వినతి పత్రం సమ ర్పించారు. మోహన్ రావును సోమవారం కలిసిన సమితి అధ్య క్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ జిల్లాకు సంబంధించిన పలు అం శాలపై మాట్లాడారు. జిల్లా సిద్ధిం చే వరకు కలిసి పోరాడుదాం. ఇం దులో భాగంగా పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లా ఆవశ్య కత ఎంతైనా అవసరమని ఆయ నకు వివరించారు. బీజేపీ నేత మోహన్‌రావు తన వంతు సహా య సహకారం అందించాలని కో రినట్లు చెప్పారు. జిల్లా సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రంలోని నోటీసు బోర్డులో తమ హాల్ నంబర్లను వెతుక్కుంటున్న విద్యార్థులు

పరీక్ష బాగా రాయాలని పరీక్ష రాసే కూతురికి ఆల్ ది బెస్ట్ చెబుతున్న తల్లి

పదిలంగా పరీక్షలు షురూ..

మారేడ్‌పల్లి, మార్చి 18: పదో తరగతి పరీక్షలు సోమ వారం ప్రశాంతంగా మొదలయ్యాయి. ఉదయం 9:30 గంటలకు ప్రారంభం కావడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందు చేరుకున్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు, తల్లిదండ్రు లతో రద్దీ వాతావరణం ఏర్పడింది. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ పరిధిలో రెజిమెంటల్‌బజార్, బేగంపేట, శివాజీనగర్, మోండా మార్కెట్, బన్సీలాల్ పేట, బోలక్‌పూర్, మారేడ్‌పల్లి, పికెట్, రసూల్‌పురా, తిరుమలగిరి, బోయిన్‌పల్లి, బొల్లారం ప్రాంతాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏ ర్పాటు చేశారు. ఉదయం 9 గంటలకే విద్యార్థుల హాల్ టిక్కెట్లను పరిశీలించి పరీక్ష కేంద్రాల్లోకి ఉపాధ్యాయులను అనుమతించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యాశాఖ అధికా రులు అన్ని ఏర్పాట్లు చేశారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా స్థానిక ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసు కున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ మైన ఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

పరీక్షకు ఆలస్యం కాకుండా.. ఓ విద్యార్థి పరుగు

పరీక్షా కేంద్రంలో కూతురికి పరీక్షా రాసే గదిని వెతికి పెడుతున్న ఓ విద్యార్థిని తల్లి, పక్కన విద్యార్థిని

ఆల్ ది బెస్ట్..

కంటోన్మెంట్ ఏడో వార్డు లాల్ బజార్ లోని హోలీ ఫ్యామిలీ పదో తరగతి పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు ఆల్ ద బెస్ట్, శుభాకాంక్షలు తెలియజేస్తున్న తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధు బాబు, పోలీస్ సిబ్బంది తదితరులు

– బొల్లారం, మార్చి 18

వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లే లక్ష్యం

ఉప కమిషనర్ సమ్మయ్య

బేగంపేట, మార్చి 18: బేగం పేట సర్కిల్ పరి ధిలో ఆస్తి పన్ను వందశాతం వసూళ్లే లక్ష్యంగా ముందు కు సాగుతున్నామ ని సర్కిల్ ఉప కమిషనర్ సమ్మయ్య తెలి పారు. ఇప్పటికే ఎనభై శాతం వసూలు అ య్యాయని, మరో ఇరవై శాతం ఈ నెలా ఖరు వరకు లక్ష్యం చేరుకుంటామన్నారు. ఆస్తి పన్ను బకాయిదారులకు ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పాత బకాయిలపై 90 శాతం వడ్డీ మాఫీ ప్రకటించామని చెప్పారు. బకాయిదారులకు అర్థమయ్యేందుకు వివి ధ ప్రాంతాల్లో అవగాహన కూడా కల్పిస్తు న్నామన్నారు. ఆస్తి పన్ను సమస్యలను పరి ష్కరించేందుకు జీహెచ్ఎంసీ నిర్దేశించిన వేదికలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో భా గంగా ఆదివారం నిర్వహించిన వేదికలో ఆ స్తి పన్ను సమస్యలపై 17 దరఖాస్తులు వ చ్చాయని, వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరి కొన్ని రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తు న్న నేపథ్యంలో ఆస్తి పన్ను బకాయిదారు లకు జీహెచ్ఎంసీ ప్రత్యేక ఆఫర్‌ను కల్పిం చిన విషయం తెలిసిందే మొండి బకాయి దారులు 90 శాతం వడ్డీ అందించిన విష యం తెలిసిందే. మరో 80 శాతం రానున్న 12 రోజులలో పూర్తి స్థాయి లక్ష్యం కోసం ముందుకు సాగుతున్నామని తెలిపారు.

ఇన్‌ఫెక్షన్ నివారణ చర్యలపై ముగిసిన అవగాహన

బన్సీలాల్‌పేట్, మార్చి 18: దవాఖానలో రోగులు త్వరగా కోలుకోవడానికి ఇన్‌ఫెక్షన్ నివారణ చర్యలు ఎంతో దోహదపడతాయని కింగ్ కోఠి ప్రభుత్వ దవాఖాన, పెథాలజీ విభాగం డిప్యూటీ సివిల్ సర్జన్, ఏఓ డాక్టర్ మల్లికార్జున్ అన్నారు. బోయిగూడలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, సికింద్రాబాద్‌లో కంటిన్యూడ్ నర్సింగ్ ఎడ్యుకేషన్-4లో భాగంగా ఏడు రోజుల పాటు 'ఇన్‌ఫెక్షన్ నివా రణ – నియంత్రణ చర్యలు' అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సు సోమవారం ముగిసింది. ఇందుకు మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. నర్సింగ్ ఆఫీసర్ల విధి నిర్వహణలో ఎంతో ముఖ్యమైన ఈ అంశంపై అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నర్సింగ్ కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ (న ర్సింగ్) శాఖ, న్యూఢిల్లీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో నగరంలోని గాంధీ, ఉస్మానియా, నిలోఫర్, ఫీవర్, ఛాతి, క్యాన్సర్, జిల్లా, ఏరియా దవాఖానలకు చెందిన నర్సింగ్ ఆఫీసర్లు హాజరయ్యారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, సికింద్రాబాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విద్యుల్లత మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో దవాఖానలో చేరిన రోగులకు ఎలాంటి ఇన్‌ఫెక్షన్ సోకకుండా జాగ్రతలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని, తద్వారా వారు సంపూర్ణ ఆరో గ్యంతో డిశ్చార్జి అవుతారన్నారు. విధి నిర్వహ ణలో వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు ఇన్‌ఫెక్షన్ బారిన పడకుండా జాగ్రతలను తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ శిబిరంలో ప్రొఫెసర్ రేణుకాదేవి, అధ్యాపకులు ఎం.విజయ కుమారి, పి.భాగ్యలక్ష్మి, పి.చరిత, ఎం.వనజ, వి.మధుర, ఎం.మంజుల పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ మల్లికార్జున్, ప్రిన్సిపాల్ డాక్టర్ విద్యుల్లత

తైక్వాండోలో కాంస్యం

తైక్వాండో చాంపియన్‌షిప్ 12వ రాష్ట్ర స్థాయి పోటీల్లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న పల్లవి మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని.

– బొల్లారం, మార్చి 18;

23న ఫాల్కనర్ వర్సిటీ స్పాట్ అడ్మిషన్లు

అమీర్‌పేట్, మార్చి 18: భారతీయ విద్యార్థులకు అధునాతన బిజినెస్ మేనేజ్ మెంట్ కోర్సులను అందుబాటులోకి తెస్తూ అలబామాలోని మాంట్ గోమెరీకి చెందిన ఫాల్కనర్ వర్సిటీ ఈ నెల 23న బేగంపేట్ లోని హోటల్ తాజ్ వివాంతాలో స్పాట్ అడ్మిషన్లు అందించనుంది. అమీర్‌పేట్‌లో ని హోటల్ ఆదిత్య పార్క్‌లో సోమవారం జరిగిన సమావేశంలో విశ్వవిద్యాలయ అధ్యక్షులు మిచ్ హెన్రీ మాట్లాడారు. మాస్ట ర్ ఆఫ్ సైన్స్ ఇన్ మేనేజ్‌మెంట్ ఇన్ బిజి నెస్ అనలిటిక్స్, మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ మేనేజ్‌మెంట్ ఇన్ ఐటీ వంటి ప్రధాన కో ర్సులకు సంబంధించి ఈ నెల 23న స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని, ఈ విషయంలో వర్సిటీ హబ్ వారు భారతీయ విద్యార్థులకు విశ్వవిద్యాలయ ఎంపిక, ట్యూషన్ ఫీజులు, వీసా ఇంటర్వ్యూలు వంటి అంశాల్లో సహ కారాన్ని అందిస్తుందన్నారు.

ఉద్యమకారుడు గజ్జెలకు టికెట్ కేటాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

బొల్లారం, మార్చి 18: కంటోన్మెంట్ అసెం బ్లీ ఉప ఎన్నికల్లో ఉద్యమ నాయకుడు గజ్జెల నాగేష్‌కు బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించా లని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోరా రు. ఈ సందర్భంగా సోమవారం బొల్లారం ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ, దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందడం బాధాకరమన్నారు. కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక నేపథ్యంలో ఉద్యమ నాయకుడైన గజ్జెల నాగేష్‌కు బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించాలని కోరుతున్నట్లు ఆయ న అనుయాయులు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకుడు రంగా రవీం దర్ గుప్తా, రావుల సతీష్, సత్యనారాయణ గౌడ్, ప్రభు గుప్తా, మురళి యాదవ్.అరుణ్ యాదవ్, జంగిలి రాజు పాల్గొన్నారు

లష్కర్‌లో ఎన్నికల కోడ్.. మొదలైన తనిఖీలు

- అధిక నగదు తరలింపులపై పోలీసుల దృష్టి
- వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీల తొలగింపు

బేగంపేట్, మార్చి 18: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి రావ డంతో లష్కర్‌లో అధికారులు తమ విధులు షురూ చేశారు. కోడ్ ఆఫ్ కండక్ట్, ఫ్లైయింగ్ స్క్వాడ్, పోలీసులు లాంటి బృందాలు రంగంలోకి దిగాయి. ఇప్పటికే వారం రోజులు ప్రధాన కూడళ్ల వద్ద చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి పోలీసులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. అనుమా నాస్పద వ్యక్తులు, వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు చేస్తున్నారు. ఎవరైనా నిబంధలకు మించి నగదు తీసుకువెలుతు న్నారా? అనే అంశాలపై దృష్టి సారిస్తున్నారు. సికింద్రాబాద్ ప్రాంతం లోని వ్యాపార వాణిజ్య కేంద్రంగా ఉన్న బేగంపేట్, రాణిగంజ్, ఎంజీ రోడ్డు, ప్యారడైజ్, ప్యాట్నీ, మినిస్టర్ రోడ్డు ప్రాంతాల్లో నిఘా ముమ్మరం చేశారు. మరోవైపు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీ లను తొలగిస్తూ గోడలపై రాతలను సైతం తీసివేస్తున్నారు. పిల్లర్లకు ఉన్న బ్యానర్లను అడ్వర్టైజ్‌మెంట్ స్టిక్కర్లను పూర్తిగా తొలగిస్తున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించునే వాతావరణాన్ని కల్పించేందుకు పోలీసులు అవగా హన కవాతులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఉత్తర మండలం పరిధిలోని 12 పోలీస్‌స్టేషన్ల పరిధిలో నిత్యం తనిఖీలు చేప డుతున్నారు. ప్రధానంగా మహంకాళి, బేగంపేట్, గోపాలపురం, రాంగోపాల్‌పేట్, కార్ఖాన, మార్కెట్ ఇవి కమర్షియల్ ప్రాంతాల్లో నిత్యం తనిఖీలు చేస్తూనే ఉన్నారు. ఎన్నికల నియామావళికి అనుగ ణంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కోడ్‌కు విరుద్ధంగా ఉంటే వేటు తప్పదంటున్నారు.

గోడలపై ప్రచార రాతలను తీసివేస్తున్న సిబ్బంది

గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలను చేపట్టిన డి.రాజును కలిసిన బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కె.లక్ష్మీపతి, రజాక్, అబ్బాస్, రుక్నుద్దిన్, వెంకటేశ్, రమేశ్‌లు ఆయనకు సన్మానం చేసి, అభినందనలు తెలిపారు.

– బన్సీలాల్‌పేట్, మార్చి 18

ఉప ఎన్నికలో అన్ని పార్టీలు మాదిగలకే టికెట్ కేటాయించాలి

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు

కంటోన్మెంట్, మార్చి 18: కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు మాదిగ సామాజిక వర్గానికే టికెట్ కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు అన్నారు. కంటోన్మెంట్ పరిధిలోని మూడో వార్డులో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న కంటో న్మెంట్ నియోజవర్గం ఉప ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు మాదిగ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గత 50 ఏండ్లలో ఏ ప్రధాన పార్టీ కూడా మాదిగ సామాజిక వర్గా నికి టికెట్ కేటాయించలేదని మండిపడ్డారు. ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైన కంటోన్మెం ట్‌లో అత్యధికంగా మాదిగ సామాజిక వర్గా నికి చెందిన వారే ఉన్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లోనైనా మాదిగలకు టికెట్ కేటాయిస్తే మాదిగల ఐక్యతను చాటుతామని పేర్కొ న్నారు. ఈ సమావేశంలో ఇటుక శ్రీ కిషన్ మాదిగ, అజిత్ కల్యాణ్, ఇటుక గోపి మాదిగ, రొట్టెల సునీల్ కుమార్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, శివ, మురళి మాదిగ తద తరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు సత్కారం

ఉస్మానియా యూనివర్శిటీ, మార్చి 18: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని ఉస్మానియా యూనివర్సిటీ గెస్ట్ హౌజ్‌లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను డైరెక్టర్ ప్రొఫెసర్ జహంగీర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మహిళలను గౌరవిం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.